Volume VI - Issue III
March 2023

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



## ఆయన వలె నడిపించు

అతిథి సంపాదకీయం

# యేసు వలె నడిపించు

ప్రతి ఒక్కరూ జీవితంలో ఏదో ఒక సమయంలో అధికారికంగా లేదా అనధికారికంగా ఒక నిర్దిష్ట స్థాయి నాయకత్వాన్ని ప్రదర్శిస్తారు. ఇంకా చెప్పాలంటే మనమందరం ఏదో ఒక రకంగా నాయకులమే. నాయకత్వాన్ని జీవితంలోని అనేక అంశాలలో చూడవచ్చు. తల్లిదండ్రులు తమ ఇళ్లలో నాయకత్వాన్ని ప్రదర్శిస్తారు. పిల్లలు తమ తల్లిదండ్రులు లేదా తమకు అప్పగించిన నాయకత్వ పాత్రలు, బాధ్యతలను నిర్వహిస్తారు. ఇలా వర్క్ ప్లేస్‌లో, కళాశాలలో, కుటుంబంలో లేదా సమాజంలో ఎక్కడైనా సరే, బలమైన నాయకత్వ నైపుణ్యాలను కలిగి ఉండటం వల్ల విజయం సాధించవచ్చు.

సంస్కృతి, సమాజానికి దిశను ఏర్పరచడంలో నాయకులకు ముఖ్యమైన పాత్ర ఉంటుంది. అయితే, ప్రతి నాయకుడు బహుముఖ ప్రజ్ఞశాలి కాదు. కాబట్టే, బలమైన నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించుకోవడానికి ప్రతి నాయకుడు ఒక రోల్ మోడల్‌ను కనుగొనడం మరియు వారి నుండి ప్రేరణ పొందడం అవసరం.

భూమ్మీద జీవించిన నాయకులలో అత్యుత్తమ రోల్ మోడల్ యేసు క్రీస్తు. ఆయన జీవితం, బోధనలు తరతరాలుగా ప్రజలకు నాయకత్వానికి శక్తివంతమైన ఉదాహరణను అందించాయి. నాయకులు యేసు క్రీస్తును ఆదర్శంగా తీసుకుంటే, మనకు పరిపూర్ణ సమాజం ఉంటుంది. ఆయనలాగా నాయకత్వపటిమను ప్రదర్శించడం కష్టమైనప్పటికీ, యేసు ప్రదర్శించిన నాయకత్వ సూత్రాలు, విలువలను పాటిస్తే మనం ప్రభావవంతమైన నాయకులుగా ఉండేందుకు దోహదపడతాయి.

యేసు క్రీస్తు ఈ లోకంలో జీవించినప్పుడు తన శిష్యుల పాదాలను కడగడం ద్వారా "మనుష్యకుమారుడు పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుటకును అనేకులకు ప్రతిగా విమోచన క్రయధనముగా తన ప్రాణము నిచ్చుటకును వచ్చాడని" తెలియజేసాడు (మత్తయి 20:28). ప్రతి నాయకుడు లేదా కాబోయే నాయకుడు యేసులా నడిపించడానికి నేర్చుకోవాల్సిన, స్వీకరించాల్సిన పరిపూర్ణ మాదిరి. క్రీస్తు నాయకత్వ మాదిరి నాయకులు సేవ చేయడానికి పిలువబడతారు గాని సేవించబడడానకి పిలవబడరని చూపిస్తుంది.

యేసు లాగా నడిపించే మరో అంశం వనరులను చేకూర్చడం. ఆయన అవసరమైన వారికి, సహాయం కోరిన వారికి వనరులను అందించాడు. ఆహారం అందించడం నుండి అనారోగ్యంతో ఉన్నవారిని స్వస్థపరచడం వరకు సహాయం చేసాడు. కనాను వివాహంలో నీటిని ద్రాక్షరసంగా మార్చడం ద్వారా ఆయన ప్రేమను, కరుణను, సంరక్షణను, ఉదార స్వభావాన్ని స్పష్టంగా చూడొచ్చు. తోటి విశ్వాసులకు వనరులను సమకూర్చాల్సిన బాధ్యత నాయకులపై ఉంది. అత్యవసరమైన పరిస్థితులను నైపుణ్యంగా నిర్వహించేవాడే నిజమైన నాయకుడు.

యేసులా నడిపించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు బలమైన ప్రార్థన జీవితాన్ని అభివృద్ధి చేసుకోవడం చాలా అవసరం. యేసు తన పరిచర్య కోసం దేవుని నడిపింపు, గ్రహింపు కోసం ప్రార్థనలో సమయాన్ని వెచ్చించేవాడు. తరచుగా శిష్యులతో కలిసి ప్రార్థించేవాడు. యూదులు ఆయనను సిలువకు అప్పగించేముందు కూడా గెత్సేమనే తోటలో ప్రార్థిస్తున్నాడు (మత్తయి 26:36-56). యేసు వలె నడిపించడానికి కృషి చేసే నాయకులు ప్రార్థనకు ప్రాధాన్యతనివ్వాలి.

ఒక మిషన్ కలిగి ఉండటం నాయకత్వం యొక్క మరొక ముఖ్యమైన అంశం. యేసు క్రీస్తుకు పుట్టుక నుండి ఆయన మరణం మరియు పునరుత్థానం వరకు ఒకే ఒక సంకల్పం కలిగియున్నాడు. ఆయన చేసిన ప్రతిదీ ఆ సంకల్పంలోనే ఉంది. అదే దేవుని రాజ్యాన్ని గురించి, నశించిన లోకానికి దేవుడు విమోచనను అందించడం. విజయవంతమైన నాయకులు స్పష్టమైన మిషన్‌ను కలిగి ఉండాల్సిన ప్రాముఖ్యతను అర్థం చేసుకుంటారు.

మిషన్, లక్ష్యం లేకుండా, నాయకులు అలాగే వారిని అనుసరించేవారు దృష్టి మరియు దిశను కలిగి ఉండరు మరియు వారి లక్ష్యాలను సాధించడానికి కష్టపడతారు. విజయం సాధించడానికి మిషన్ ప్రేరణను అందిస్తుంది. కాబట్టి, నాయకులుగా ఉండగోరేవారికి తమకంటూ ఒక మిషన్, లక్ష్యం కలిగియుండాలి.

చివరగా, యేసులా నడిపించడానికి క్షమించే గుణం అవసరం. యేసు తన శిష్యుల పట్ల మరియు తనకు అన్యాయం చేసిన వారి పట్ల దయ మరియు క్షమాపణ చూపించాడు. ఒక నాయకుడిగా ఉన్నప్పుడు ఎవరైనా అన్యాయంగా వ్యతిరేకించినప్పుడు లేదా బహిరంగంగా "సిలువ" వేసినప్పుడు, యేసు క్రీస్తు ప్రతిస్పందించినట్లుగా చేయడానికి ఇష్టపడాలి. ఒకవేళ ఎవరైనా, తప్పులు చేసిన వాటిని గుర్తించి, పరిష్కరించి, ఆపై ముందుకు సాగాలి.

యేసు క్రీస్తు లాంటి నాయకత్వ శైలిని ప్రతిబింబిచాలని అనుకున్నప్పుడు మనలో చాలా మందికి అది ఒక పెద్ద సవాలు. అయితే, ఒక శిష్యునిగా యేసు క్రీస్తును అనుసరిస్తున్నప్పుడు ఆయన మాదిరి నుండి నేర్చుకుని ఇతరులను ఆయనలా నడిపించడం సాధ్యమే. ప్రభు అట్టి కృపను మనకు దయచేయును గాక!

– డాక్టర్ ఆర్.సుదర్శన్, హైదరాబాద్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume VI - Issue III, Mar 2023

A publication of the UESI-TS Publication Trust


## విషయ సూచిక


| | |
|---|---|
| అనుసరించు... నడిపించు | 4 |
| **Shine in the dark world** | 7 |
| దెబోరా | 9 |
| హన్నా మార్ష్ మన్ | 10 |
| నేను ఇంకో కథ రాశానోచ్ | 13 |
| **Working Together** | 15 |



## EDITORIAL BOARD

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad


## UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

## VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 8985482388

**Note:This account is only for VV & Literature purchases**

## THEMES

**APRIL: TREASURE, MAY: LIFE HACKS**

రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు ప్రతి నెల **10వ తారీఖు లోపల** editorvv2018@gmail.com కు పంపించగలరు.

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు

## UESI-TS VIDYARTHI VELUGU EDITORIAL BOARD

WISHES

**HAPPY WOMEN'S DAY**



## నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)**

విద్యార్థులకు - రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

**హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం।।రాలు)**

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

**సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం।।రాలు)**

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-



# అనుసరించు... నడిపించు

ఆనాటి నాయకుడు, నేటికీ నాయకుడిగా కొనసాగుతున్నాడు. వినయం, సేవతత్వం కలిగి ఎలా ముందుకెళ్లాలో చూపించాడు. నాయకుడిగా ఉండాలో చూపించాడు. బలానికి, ధైర్యానికి, కరుణకు ఆయన ఆదర్శం. ధర్మమార్గాన్ని చూపించి, మనం అనుసరించడానికి ఆదర్శంగా నిలిచిన పరిపూర్ణ నాయకుడు ఆయన. ఆయనే యేసు క్రీస్తు.

**నాయకత్వానికి భిన్నమైన నాయకత్వం**

'మీలో ఆలాగుండకూడదు' (మత్తయి 20:26) అనేది యేసుక్రీస్తు యొక్క దృఢమైన ప్రకటన. ఆయన తన కాలపు ప్రజలు (మన రోజులలో కూడా) ఆలోచించిన నాయకత్వాన్ని, దేవుని రాజ్య విలువలకు అనుగుణంగా ఉండే ఆయన నాయకత్వానికి ఉండే తేడాను తెలియజేస్తూ ఇలా అన్నాడు, "అన్యజనులలో అధికారులు వారిమీద ప్రభుత్వము చేయుదురనియు, వారిలో గొప్పవారు వారిమీద అధికారము చేయుదురనియు మీకు తెలియును." దేవుని రాజ్య ప్రజలు నాయకత్వాన్ని చూచే విధానంలో "మీలో అలా కాదు" అని ఆయన తీవ్రమైన వ్యత్యాసాన్ని కనపరిచాడు.

**నాయకుడైన క్రీస్తు**

యేసుక్రీస్తు తన ఉపదేశం, క్రియల ద్వారా ఆత్మీయ నాయకుడు ఎలా ఉండాలని చెప్పాడో లేఖనాల్లో స్పష్టంగా ప్రస్ఫుటమౌతున్నది.

- "నడిపించేవాడు సేవచేసేవాడిలా ఉండాలి... సేవ చేసేవాడిలా నేను మీ మధ్య ఉన్నాను" (లూకా 22:26-28).

> "నాయకులు ప్రామాణికమైన క్రైస్తవ నాయకత్వాన్ని ప్రదర్శించాలనుకుంటే మరియు కీలకమైన మార్పును తీసుకురావాలనుకుంటే, వారు యేసు మార్గంలో నాయకత్వాన్ని అందించడం నేర్చుకోవాలి.

- "నేను పరిచారము చేయించుకొనుటకు రాలేదు గాని పరిచారము చేయుడానికి వచ్చాను" (మార్కు 10:45).
- "మీలో ఎవడు గొప్పవాడై యుండగోరునో వాడు మీ పరిచారకుడైయుండవలెను; మీలో ఎవడు ముఖ్యుడై యుండగోరునో వాడు మీ దాసుడైయుండవలెను" (మత్తయి 20:26-28).

### ప్రభావంతమైన నాయకత్వం

బైబిల్‌లోని నాయకత్వంపై సమకాలీన రచయితలలో ఒకరైన జాన్ మాక్స్వెల్ నాయకత్వాన్ని ఇలా నిర్వచించాడు, "నాయకత్వమంటే ప్రభావితం చేయడం". యేసు ఇప్పటివరకు జీవించిన వారికంటే ఎక్కువమంది ప్రజలను ప్రభావితం చేశాడు. సోక్రటీస్ 40 సంవత్సరాలు, ప్లేటో 50 సంవత్సరాలు, అరిస్టాటిల్ 40 సంవత్సరాలు, అంటే మొత్తం 130 సంవత్సరాల గొప్ప తత్వశాస్త్రం బోధించారు. కానీ యేసు మాటలు ఆ ముగ్గురు గొప్ప తత్వవేత్తల కంటే ఎక్కువగా బోధించబడ్డాయి మరియు ప్రభావితంచేయబడ్డాయి.

యేసు ఎన్నడూ ఒక్క చిత్రాన్ని గీయలేదు. మైకేలాంజెలో మరియు లియోనార్డో డావిన్సీ మరియు రాఫెల్ మొదలగు వారి గొప్ప చిత్రాలు యేసు జీవితం కారణంగా ప్రేరణ పొందాయి. యేసు ఎన్నడూ ఒక్క కవిత్వం రాయలేదు, కానీ జాన్ కీట్స్, మిల్టన్ మరియు గొప్ప కవులు అక్షరాలా ఆయన జీవితం నుండి ప్రేరణను పొందారు.

యేసు కాలంలోని ప్రజలు "పశువుల తొట్టిలో పుట్టి, వడ్రంగి కొడుకుగా జీవిస్తూ, పాపులతో భుజించే, వేశ్యతో మాట్లాడుతూ, పన్ను వసూలు చేసేవాడిని శిష్యునిగా చేసుకొని, ఒక చెంపకు రెండో చెంపను తిప్పుతూ, డెబ్బై సార్లు క్షమించుచూ, గాడిదపై విజయోత్సాహంతో ఊరేగుతూ, ముళ్ల కిరీటం ధరించి, హేళన చేయబడి, ఉమ్మివేయబడి, ఇద్దరు దొంగల మధ్య నేరస్థుడిగా సిలువపై వేలాడదీయబడిన" నాయకుడి కోసం వారు వెతక లేదు గాని రోమా సామ్రాజ్య బానిసత్వం నుండి విడుదల యిచ్చే సైన్యాలతో వచ్చే నాయకుడి కోసం వెదికారు.

ఈ యేసు నిజమైన నాయకుడు. వ్యక్తులను స్వస్థపరచినప్పుడు వారిపట్ల శ్రద్ధ, ఆలయంలో రూకలు మార్చే వారిని చెదరగొట్టినప్పుడు ఆయన సత్యం, బావి వద్ద స్త్రీతో మాట్లాడడం ద్వారా ఆయన తరాలుగా ఉన్న కుల అడ్డంకులను బద్దలు కొట్టడం, వ్యభిచారంలో పట్టబడ్డ స్త్రీని రాళ్ళతో కొట్టాలని పరిసయ్యులు సిద్ధమయినప్పుడు ఆమె పక్షాన వాదించడం ద్వారా ఆయన క్షమాగుణం, శిష్యుల పాదాలను కడిగినప్పుడు ఆయన సేవకత్వం, సిలువపై వేలాడినప్పుడు ఆయన త్యాగం- ఇవన్నీ ఆయన మాదిరి నాయకత్వానికి నిర్వచనాలు.

### నాయకుడైన క్రీస్తు నుండి నేర్చుకోదగ్గ పాఠాలు

నాయకులు ప్రామాణికమైన క్రైస్తవ నాయకత్వాన్ని ప్రదర్శించాలనుకుంటే మరియు కీలకమైన మార్పును తీసుకురావాలనుకుంటే, వారు యేసు మార్గంలో నాయకత్వాన్ని అందించడం నేర్చుకోవాలి. అందులో కొన్ని...

**1. దృక్పథం మరియు నియమాలు (Perspective and Principle)**

నాయకత్వం గురించి యేసు క్రీస్తు స్పష్టమైన దృక్పథం కలిగియున్నాడు. ఆయన నియమం ప్రకారం జీవించాడు. క్లిష్ట పరిస్థితుల నుండి బయటపడాలనే ఉద్దేశంతో ఎన్నడూ నియమాలకు రాజీపడలేదు.

**2. మాదిరి మరియు ప్రదర్శన (Example and Demonstration)**

యేసు క్రీస్తు ఏదైతే బోధించాడో అదే జీవించాడు. ఇది నాయకుని యొక్క ప్రామాణికత. నాయకుడు సేవకుడై ఉండాలని చెప్పిన యేసయ్య తన శిష్యుల పాదాలు కడగడం ద్వారా ప్రదర్శించాడు.

**3. దర్శనం మరియు ఉద్దేశం (Vision and Purpose)**

యేసుక్రీస్తు తన పరిచర్యలో తన దర్శనాన్ని ఎప్పుడూ కోల్పోలేదు. ప్రజలు ఇంకా వారితో ఉండాలని కోరుచున్నప్పుడు, ఆయన

సున్నితంగా 'నేను ఇతర గ్రామాలలో కూడా బోధించాలి' అని తన దర్శనం వైపుగా ప్రయాణించాడు.

### 4. పరివర్తన మరియు ఎదుగుదల (Transformation and Growth)

యేసు క్రీస్తు తన భూలోక పరిచర్యలో సామాన్యమైన, ఎన్నో బలహీనతలు కలిగిన వ్యక్తులను ఎన్నుకొని తన నాయకత్వంలో గొప్ప వ్యక్తులుగా, ధైర్యవంతులుగా, శక్తివంతులుగా ఎదుగునట్లు తీర్చిదిద్దాడు. చివరకు వారు పిలువ బడిన పిలుపు కోసం వారి ప్రాణాన్ని త్యాగం చేయడానికి కూడా వెనుకాడలేదు.

### నాయకులుగా ఆచరించవలసినవి

క్రైస్తవ నాయకత్వంలో రాణించాలనుకునే వారు, యేసు జీవితం మరియు ఆయన బోధనల నుండి తీసుకోబడిన సూత్రాలను పాటించాలి. పరిపూర్ణ నాయకత్వానికి నమూనాగా మరియు ప్రేరణగా ఉన్నవి, పాటించవలసినవి...

1. ఇతరులను సేవించడానికి ప్రతి అవకాశాన్ని వెదకాలి.
2. ఎవరూ కేవలం పదవులు, స్థానాన్ని బట్టి నాయకులు కాలేరు గాని, వారు ఇతరులను సేవించడం ద్వారా ప్రభావితం చెయ్యగలరు.
3. ఇతరులను సేవించడం కోసం అవసరమైతే వెనుక సీట్లు తీసుకోవడానికి సిద్ధపడాలి.
4. గ్లోబల్‌గా ఆలోచించాలి, స్థానికంగా పనిచేయాలి.
5. ఫలితాల కోసం కష్టపడాలి అదే సమయంలో సంబంధాలను కోల్పోకూడదు.
6. ప్రమాణాలలో దృఢంగా ఉంటూనే వ్యక్తీకరణలో మర్యాదపూర్వకంగా ఉండాలి.
7. సత్యాన్ని ఎట్టి పరిస్థితుల్లో దృఢపరచాలి గాని ప్రేమతో చెప్పాలి.
8. వ్యక్తులను గొప్ప పనుల కోసం సవాలు చేయాలి. అదే సమయంలో వారిని ప్రోత్సహించాలి.
9. ఇతరులను నడిపించాలి. అదే సమయంలో వారినుండి నేర్చుకోవడానికి యిష్టపడాలి.
10. మన బలాన్ని గుర్తెరగాలి. అదే సమయంలో మన బలహీనతలు గురించి అవగాహన కలిగియుండాలి.

### ముగింపు

యేసు మాదిరిని అనుసరించడం ద్వారా మనం మంచి నాయకులుగా మారవచ్చు. మనం మరింత వినయంగా, నిస్వార్థంగా మరియు సహనంగా ఉండటం నేర్చుకోవచ్చు. మన చుట్టూ ఉన్నవారి అవసరాలను గమనించడం నేర్చుకోవచ్చు మరియు మనం నడిపించేవారి మాటలు వినడానికి సిద్ధంగా ఉండడం, తెలివైన నిర్ణయాలు తీసుకోవడం నేర్చుకోవచ్చు. యేసును మన నాయకత్వానికి అంతిమ ఉదాహరణగా చూస్తున్నప్పుడు, మన నాయకత్వ సామర్థ్యాల్లో ఎదగవచ్చు మరియు మన చుట్టుపక్కల వారికి సేవ చేయడానికి మరింత మెరుగ్గా సన్నద్ధమవ్వవచ్చు.

ఇతరులను నడిపించుటకు మనం పిలువ బడినట్లుగా మన నాయకుడైన యేసు క్రీస్తును అనుసరించుటకు దేవుడు మనకు సహాయము చేయును గాక!

### Reference


1. 'Empowering Leadership' by Anthony D'Souza


– పి. స్టాన్లీ జోన్స్, మంచిర్యాల

*********

## విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. ప్రతి గ్రాడ్యుయేట్, విద్యార్థి, స్టాఫ్ విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాం. అలాగే మీ ఇయు, ఇజియఫ్ సభ్యులకు దీన్ని పరిచయం చేస్తారని, ఈ పరిచర్యను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.

2. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్‌స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించగలరు.

3. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.



# SHINE in the dark world

We are living in a dark world full of wickedness, corruption, lying, cheating, selfishness, and immorality. Many a time, it is difficult to live with people who don't care about morals and integrity. In this world, Jesus, the Light of the World, came and blessed us to become His light to shine and become a channel of blessing to our nation and society. We are highly privileged to shine as His light in this dark world.

## What does "shining as a light" mean

Shining as a light in the world can mean different things for different people. For some, it may mean taking up a leadership role in their community and working to make a positive impact on those around them. For others, it may mean standing up for those who are being mistreated or offering a helping hand in times of need. However, it all boils down to living a life of integrity and showing love and grace to those around us.

## Jesus is the light of the world

Our Lord Jesus said in John 8:12, "I am the light of the world. if you follow me, you won't have to walk in darkness, because you will have the light that leads to life."

a. Our world is wicked and full of darkness. we see our friends living in the darkness without any direction and hope. but we experience his light to live

in this corrupted and ungodly world.

b. We need God's word as a lamp to our feet (Psalm 119:105). As the buses, trucks, cars, etc, need powerful headlamps to move safely on the dark highways.

c. We need to experience his light in making crucial decisions regarding jobs, marriage, etc., including our daily interactions with others.

d. Jesus gives the guidance. Sometimes we may fail to see his light and take the wrong decisions. but God is gracious and restores us whenever we confess.

e. But if we continue our journeys in darkness recklessly and with arrogance, we may face serious disasters in our lives. We need to learn how to see his light and be blessed by meditating on his word, listening to his voice, and obeying him implicitly.

## Shine as a light on the hilltop.

Light is a metaphor for hope and it is no secret that in today's dark world, we need more hope than ever. We are children of God and have the potential to shine as a light on the hilltop. We can choose to be that beacon of light in a world of darkness. We can be that glimmer of hope that gives others the courage to keep going. We can be the source of light and joy that shines the way for others who are stuck in the shadows.

a. Bible says in Mathew 5: 14 to 16 (NLT) "you are the light of the world - like a city on a hilltop that cannot be hidden let your good deeds shine out for all to see, so that everyone will praise your heavenly father".

b. We are not only light-receivers but also light-givers. We cannot live only for ourselves; light is needed in the dark world and we must be a light to others.

c. We will pray that our dear Lord Jesus will help us the ability to reflect his light on our campus, hostel, family, and society.

## Conclusion

Let us all strive to use our gifts and talents to shine brightly in the dark world around us. The moon has no light of its own but reflects the light of the sun. God may help us to reflect the light of Christ through the power of the Holy Spirit so that all can see it in us.

The object of our shining is not that men may see how good we are, or even see us at all, but that they may see grace in us and God in us and cry, "What a Father these people must have!" (Spurgeon).

**- Mettisila Prasanna Kumar**
**AGM (Rtd), EIL-Delhi**
**Presently staying in Hyderabad**



# దెబోరా

బైబిల్‌లో అత్యంత ప్రభావవంతమైన మహిళల్లో దెబోరా ఒకరు. దెబోరా అంటే తేనెటీగ. న్యాయాధిపతులు 4:4లో, ఆమె ఇశ్రాయేలుకు ప్రవక్త మరియు న్యాయాధిపతి అని వ్రాయబడింది. ఒక ప్రవక్తగా, ఆమె దేవుని స్వరాన్ని విని దానిని విశ్వసించింది. దేవుడు దెబోరాతో మాట్లాడినప్పుడు, ఆమె వెంటనే బారాకును పిలిచి, ఇరవై సంవత్సరాలుగా తమను అణచివేసే వారిపై యుద్ధంలో ప్రజలను నడిపించమని చెప్పింది. దెబోరా లేకుండా వెళ్ళడానికి బారాకు ఇష్టపడక పోయినప్పుడు, ఆమె అతనితో వెళ్తానని బదులిచ్చింది. ఆమెను నాయకత్వం వహించడానికి పిలిచినప్పుడు, ఆమె చక్కటి ప్రణాళిక చేసి, నడిపిస్తూ బాధ్యతలను అప్పగించింది.

ఇశ్రాయేలీయులు దేవుని ఆజ్ఞల అనుగుణంగా జీవిస్తున్నారని నిర్ధారించే విధంగా న్యాయాధిపతిగా ఆమె తీర్పు చెప్పింది. ఆమెకు దేవునితో విశేషమైన సంబంధం ఉంది. ప్రశంసలు వచ్చినప్పుడల్లా, ఆమె దేవునికి ఘనతను ఇచ్చింది.

దెబోరా జీవితం మనల్ని అనేక విధాలుగా సవాలు చేస్తుంది. దేవునికి మరియు ఇతరులకు అందుబాటులో ఉండవలసిన అవసరాన్ని ఆమె మనకు గుర్తుచేస్తుంది. మనం చేయలేని దాని గురించి చింతించకుండా, మనం చేయగలిగిన వాటిపై మన ప్రయత్నం చేయాలని ఆమె ప్రోత్సహిస్తుంది. తెలివైన నాయకులుగా ఉండాలని ఆమె సవాలు చేస్తుంది. దేవుడు నియంత్రణలో ఉన్నప్పుడు ఒక వ్యక్తి ఏమి సాధించగలడో దెబోరా జీవితం చూపిస్తుంది.

దెబోరా తన గురించి తెలియజేస్తూ, ఆమె ప్రవక్త లేదా భార్య లేదా న్యాయమూర్తి లేదా నాయకురాలు లేదా ప్రభావాన్ని లేదా అధికారాన్ని చూపించే ఇతర పదాలను ఉపయోగించలేదు. ఆమెకు పదవి వ్యామోహం లేదని, ఆమె తనను తాను "ఇశ్రాయేలీయులందరికి తల్లి (న్యాయాధిపతులు 5:7)" అని అభివర్ణించింది. ఆమె తన స్వంత జీవసంబంధమైన పిల్లలకు మాత్రమే కాదు, ఇశ్రాయేలు పిల్లలందరికీ తల్లి. వారు ఎవరి వారో, ఎవరిని సేవిస్తున్నారో కూడా మర్చిపోయినప్పటికీ, దెబోరా వారికి గుర్తు చేసి విజయకేతనంగా నెమ్మది వైపు ఊరేగించింది.

దెబోరాకు ఉన్నదంతా ఈ రోజు మనకు అందుబాటులో ఉంది. ఆమె జ్ఞానం లేఖనాలలో ఉన్నట్లు చూడొచ్చు. దేవునిపై ఆమెకున్న విశ్వాసం ఆయనతో ఉన్న సంబంధంలో కనిపిస్తుంది. మనం దేవునిపై, ఆయన వాగ్దానాలపై నమ్మకం ఉంచినప్పుడు ఆమె లాగా ధైర్యంగా నిలబడవచ్చు. ఆమె నిగూఢ శక్తి మరియు ప్రశాంతమైన నాయకత్వం తనపై కాకుండా తన దేవుడిపై విశ్వాసానికి గుర్తు.

మనం కూడా దేవునికి విధేయులమై, ధైర్యంగా ఉండి, యుఇయస్‌ఐలోని మన విద్యార్థులందరికీ "తల్లులుగా" ఉందాం.

**Reference:**


1. "What we can learn about courage and faith from Deborah" – Susan J. Nelson.
2. Chronological Life Application study Bible.



– డా. పి ఆల్ఫా వి యస్ కుమారి,
గెస్ట్ ఫ్యాకల్టీ, సైకాలజీ విభాగం,
కాకతీయ యూనివర్సిటీ.



# హన్నా మార్ష్ మన్
## (1767-1847)
## పిల్లర్ ఆఫ్ ద సెరంపూర్ మిషన్

హన్నా మార్ష్ మన్ భారతదేశానికి వచ్చిన మొట్టమొదటి మహిళా మిషనరీ. సెరంపూర్ (శ్రీరాంపూర్ అని కూడా పిలుస్తారు) నందు 47 సంవత్సరాలపాటు ఆమె అమూల్యమైన పరిచర్యను చేసింది. క్రైస్తవ మిషన్స్ చరిత్రలో విలియమ్ కేరీ మరియు అతని సన్నిహిత సహచరులు – జాషువా మార్ష్మన్ మరియు విలియం వార్డ్ యొక్క ప్రాముఖ్యత గురించి చాలా మందికి తెలుసు. వీరి ముగ్గురిని "సెరంపూర్ త్రయం" అని పిలుస్తారు. కానీ సెరంపూర్ మిషన్ యొక్క స్థిరత్వాన్ని కాపాడటంలో జాషువా మార్ష్ మన్ భార్య హన్నా పాత్ర గురించి చాలా కొద్దిమందికి మాత్రమే తెలుసు.

హన్నా మార్ష్ మన్ మొదటి మహిళా మిషనరీల్లో ఒకరిగా ఇంగ్లాండ్ నుండి ఇండియాకు వచ్చినప్పుడు ఆ మిషన్ లోని సభ్యులు ఆమె యొక్క జ్ఞానం మరియు సామర్థ్యంపై ఏవిధంగా అంచనా వేశారో ఊహించడం కష్టం. కానీ ఆమె జీవితం అనేకులు అనుకరించడానికి ఒక మాదిరిగా నిలిచిపోయింది.

### హన్నా యవ్వన జీవితం

హన్నా 1767 మే 13న ఇంగ్లాండు దేశంలో జన్మించింది. ఆమె తల్లిదండ్రులు జాన్ షెపర్డ్ మరియు రేచెల్ క్లార్క్ షెపర్డ్. బాప్టిస్టు పాస్టర్ జాన్ క్లార్క్ కుమార్తె అయిన రేచెల్, హన్నాకు ఎనిమిది సంవత్సరాల వయసున్నప్పుడు మరణించింది. ఆమె భక్తికి, ప్రార్థనకు చెరగని ముద్రను మిగిల్చింది. హన్నా ఇలా గుర్తుచేసుకునేది, "ఎనిమిదేళ్ళ చిన్నవయసులో ఆమె అందమైన ముఖం మరణంలో నిశ్శబ్దంగా ఉండడం నేను చూశాను. ఆమె వాత్సల్యపూరితమైన, ఆప్యాయతగల మాటలు జ్ఞాపకం చేసుకోవడానికి నేను ప్రయత్నిస్తాను. నేను అనుభవించిన నష్టం గురించి తెలియకుండా దేవుడు నా ప్రార్థనను విన్నాడని నేను అనుకుంటున్నాను." జాన్ షెపర్డ్ తన భార్యను కోల్పోవడం నుండి ఎన్నడూ కోలుకోలేదు. అతని ఆరోగ్యం తీవ్రంగా క్షీణించింది మరియు అతడు మూడు సంవత్సరాల తరువాత మరణించాడు.

ఆ తర్వాత హన్నా తన మేనమామతో కలిసి

జీవించేందుకు విల్ట్ షైర్ (Wiltshire) వెళ్లింది. ఆమె పరిపూర్ణమైన విద్యను పొందేలా చూసుకుంది. హన్నా పదిహేనేళ్ల వయసు వచ్చేంత వరకు ఆరోగ్యంగా ఎదిగింది. అప్పుడు ఆమె ఆరోగ్యం బలహీనం కావడం ప్రారంభమైంది. ఆమె స్నేహితులు ఆమె ఎలా మనుగడ సాగిస్తుందా అని తరచుగా ఆశ్చర్యపోయేవారు. ఆమె రెండు లేదా మూడు సంవత్సరాల తరువాత కోలుకుంది. ఆ సమయంలో దేవునిని ప్రేమగల తండ్రిగా చూడడం నేర్చుకున్నానని, అనారోగ్య సమయం నిజంగా తన జీవితంలో అత్యంత సంతోషకరమైనదని ఆమె ఇతరులతో పంచుకునేది. ఆమె కోలుకున్న వెంటనే తన విశ్వాసాన్ని బహిరంగ పరుస్తూ బాప్తిస్మం తీసుకుంది.

## మదర్ ఆఫ్ ది మిషన్

తనకు కాబోయే భర్త అయిన జాషువా మార్ష్ మన్ అనే నేత కార్మికుడిని కలుసుకున్నప్పుడు హన్నాకు పదిహేడేళ్లు. వారు 1791లో వివాహం చేసుకుని బ్రిస్టల్లో నివాసం ఉన్నారు. వారికి పన్నెండుమంది పిల్లలు జన్మించారు, అయితే ఆరుగురు పసిపిల్లలుగా ఉండగానే మరణించారు.

పాఠశాల ఉపాధ్యాయురాలిగా, బోధకురాలిగా ఉండాలనే తన భర్త కోరికను హన్నా ప్రోత్సహించింది కానీ, ఉత్తర అమెరికాకు వలసవెళ్ళాలనే ఆయన తాత్కాలిక ఆలోచనను గట్టిగా వ్యతిరేకించింది. విలియం కేరీ తన మిషన్ లో సహాయం చేయడానికి భారతదేశానికి వెళ్ళమని ఆమె భర్తకు పిలుపు వచ్చినప్పుడు, డోరతీ కేరీ (విలియం కేరీ యొక్క సతీమణి) వలె హన్నా కూడా మొదట్లో సంశయించింది. అయితే డోరతీ మాదిరిగా కాకుండా, ఆమె హఠాత్తుగా నిర్ణయం తీసుకోలేదు. మిషనరీ పని అవసరం గురించి చివరకు ఒప్పించబడేంత వరకు ఆమె ప్రార్థనలో తన సమయాన్ని వెచ్చించింది.

1799 మేలో హన్నా, జాషువా, వారి కుమారుడు జాన్ పోర్ట్స్మౌత్ (Portsmouth) నుండి భారతదేశానికి బయలుదేరే ఓడలో ప్రయాణించారు. గర్భవతి అయిన హన్నాకు 20 వారాల ప్రయాణం కష్టంగా ఉండేది. వారు అక్టోబరులో వచ్చి సెరంపూర్ అనే డానిష్ (డెన్మార్క్) కాలనీకి చేరుకున్నారు. 1800 జనవరిలో కేరీ, ఆయన కుటుంబం, జాన్ ఫౌంటెన్ అనే ఉపాధ్యాయుడు, ఆయన భార్య మేరీతో కలిసి మిషన్ లో చేరారు. వెంటనే మరో ఇద్దరు మిషనరీలు విలియమ్ వార్డ్, విలియమ్ గ్రాంట్ ఇంగ్లాండ్ నుండి వచ్చారు. కానీ గ్రాంట్, ఫౌంటెన్ ఇద్దరూ కొంతకాలానికే చనిపోయారు.

డోరతీ కేరీ తీవ్రమైన మానసిక వ్యాధితో పోరాడుతూ ఉండేది. మేరీ ఫౌంటెన్ ఒక బిడ్డను కనే సమయంలో తన భర్త మరణించినందుకు ఎంతో దు:ఖంతో ఉండేది. పదిమంది పెద్దలు, తొమ్మిదిమంది పిల్లలున్న మిషనరీ సంఘానికి తల్లిగా హన్నా తనను తాను నియమించుకుంది. వారు మొరావియన్ మిషనరీల మాదిరిని అనుసరించి అందరూ కలిసి జీవించాలని నిర్ణయించుకున్నారు. ఆ ఇద్దరు స్త్రీలను జాగ్రత్తగా చూసుకోవడమే కాక, ఆమె మిషన్ యొక్క ఇంటి పని మరియు అడ్మినిస్ట్రేషన్‌ను నిర్వహించింది. తమ మిషన్ మద్దతుదారులతో ఉత్తర ప్రత్యుత్తరాలను కొనసాగించేది. మరియు చాలాకాలంగా నిర్లక్ష్యం చేయబడిన విలియం కేరీ యొక్క క్రమశిక్షణ లేని నలుగురు కుమారులను విద్యావంతులను చేసే సవాలుతో కూడిన పనిని కూడా తానే చేపట్టింది. (తన బిడ్డకు జన్మనిచ్చిన తరువాత, మేరీ భారతదేశంలోనే ఉండాలని నిర్ణయించుకొని విలియం వార్డ్‌ను వివాహం చేసుకుంది).

జాషువా మార్ష్ మన్ మరియు విలియం వార్డ్ కూడా కేరీ కుమారులకు అమూల్యమైన సంరక్షణను అందించారు, మామయ్యల పాత్రను చేపట్టి, వారికి మార్గదర్శకత్వం వహించారు. యుక్తవయసులో అయోమయానికి గురైన కేరీ పెద్ద కుమారుడైన ఫెలిక్స్‌కు ఈ సంరక్షణ ఎంతో ప్రాముఖ్యమైనదని నిరూపించబడింది. తరువాత, విలియం వార్డ్ యొక్క మెంటరింగ్ జాన్ మార్ష్ మన్ (జాషువా మరియు హన్నా యొక్క పెద్ద కుమారుడు) యుక్త వయస్సులో ఉన్నప్పుడు అతని జీవితంలో కూడా విలువైన పాత్ర పోషించింది.

విదేశీ వాతావరణంలో తరచుగా అస్వస్థతలు, లోపభూయిష్టమైన భవన నిర్మాణాలు మరియు తెలియని ప్రమాదాలతో వారి జీవితం గడిచేది. ఆమె తన పత్రికలో ఇలా వ్రాసింది: "పెరట్లో ప్రయాణించేటప్పుడు పాము కాటు నుండి చాలా తృటిలో తప్పించుకున్నాను. నీ ప్రేమకును, శ్రద్ధకును అనర్హురాలను అయినను, దేవుడు ఎంత మంచివాడో, రాత్రింబవళ్లు నీచమైన నన్ను కాపాడుచున్నాడు."

## విద్యా బోధన పట్ల మక్కువ

ఈ గొప్ప భారాన్ని మోస్తూనే, హన్నా మిషనరీ పనిలో నిమగ్నమవడం కొనసాగించింది. మే 1800లో, ఆమె తన భర్తతో ఆంగ్ల పిల్లల కోసం రెండు బోర్డింగ్ పాఠశాలలను (ఒకటి బాలికలకు మరియు ఒకటి బాలురకు) భారతీయ పిల్లల కోసం ఒక ఉచిత పాఠశాలను ప్రారంభించారు. బోర్డింగ్ పాఠశాలలు ఇతర మిషనరీ సంస్థలకు కావలసిన ఆదాయ వనరులను అందించాయి.

ఈ ఉచిత పాఠశాల దేశంలోనే మొట్టమొదటిది, ప్రత్యేకించి భారతీయ బాలికలకు అప్పటివరకు సాంప్రదాయకంగా విద్య అందబడలేదు.

బాప్టిస్ట్ పాస్టర్ జాన్ రైలాండ్‌కు రాసిన ఒక లేఖలో జాషువా మార్ష్ మన్ ఇలా వ్రాశాడు "నా ప్రియమైన భాగస్వామి తన ఉద్యోగంలో చాలా సంతోషంగా ఉంది. ఆమె తన స్వంత కోరికలను ప్రక్కన బెట్టి, ఎంతో క్లిష్టమైన పాఠశాల మరియు కుటుంబ భాద్యతలతో పాటు బెంగాలీ భాషను నేర్చుకొనుచున్నది. ఆమె చాలా శ్రమతో కూడుకున్నప్పటికి నా పరచర్యకు కూడా తన వంతు సహాయాన్ని అందిస్తుంది."

విద్యను బోధించడం అనేది హన్నాకు గల ప్రత్యేక అభిరుచి. "నాకు, పిల్లలకు బోధించేంత ఆహ్లాదకరమైన ఉద్యోగం మరొకటి లేదు" అని ఆమె వ్రాసింది. కానీ ఏదైనా ప్రారంభించడానికి ముందు, ఆమె దానిని నిర్వహించగలదని నిర్ధారించుకోవడానికి ఖర్చును లెక్కించేది మరియు తనకున్న ఇతర విధుల నుండి తనను తాను విడిపించుకోగలిగేది.

ఆమె ఇలా పలికేది – "ఈ దేశానికి రావడానికి నేను ఏవిధంగానూ చింతించలేదు. నేను క్రీస్తుకు సంబందించిన ప్రతి పనికి యోగ్యురాలను కానప్పటికి, ఎంతో కృప అవసరంగా ఉన్న ఈ దేశానికి నన్ను పంపించడంలో దేవుని ప్రణాళిక గురించి తరచూ ఆశ్చర్య పడుతుంటాను. నా దైనందిన అనుభవం ఎంతగా ఉంటుందంటే, నాకంటూ ఏదీ ఉండదని నేను తరచూ భయపడుతుంటాను. ఇది నాకు తెలిసినప్పటికీ, భూమ్మీద క్రీస్తు రాజ్యం అభివృద్ధి చెందాలని, ముఖ్యంగా దానిలోని ఈ అమూల్యమైన భాగం వృద్ధిచెందాలని నేను కోరుకుంటున్నాను. ప్రత్యేకించి ఇది నా భాగ్యంగా భావిస్తాను"

తన భుజాలమీద ఇంత భారం మోస్తున్న స్త్రీగా, క్రొత్తగా వచ్చిన మిషనరీ భార్యలకు తన బాధ్యతల్లో కొంత భాగాన్ని అప్పగించడం ఎల్లప్పుడూ అంత సులభంగా ఉండేది కాదు. కొన్ని సందర్భాల్లో, వారు ఆమె ప్రమాణాలను చేరుకోలేదు, కానీ ఆమె వారిని స్వీకరించడానికి ప్రయత్నించింది. ఆమె ఒకసారి ఇలా వ్రాసింది, "ఈ క్రొత్త సహోదరీల వస్త్రధారణ నాకు ఆందోళన కలిగిస్తుంది, అయితే దేవుడు హృదయాన్ని చూస్తాడు, నిస్సందేహంగా వారు రాజకుమార్తెల వంటివారై యున్నారు."

ఆమె ఈవిధంగా పలికేది: "దేవుడు నాకు అనుగ్రహించిన సామర్థ్యం ప్రకారం నేను ప్రయాసపడతాను. ఒకరికంటే ఇద్దరు కలిసి ఏ పనినైనా మెరుగ్గా చేయగలరు. వారు తమ శ్రమకు తగిన ప్రతిఫలం పొందుతారు. నేను శ్రమపడి ఒక పునాది వేసాను. ఇప్పుడు దేవుడు నా గృహనిర్వాహకత్వాన్ని తీసివేసి మరింత యోగ్యమైన వేరొకరికి ఇవ్వడం మంచిదని భావిస్తే, నేను తప్పక లోబడాలి."

## ముగింపు

హన్నా సెరంపూర్ మరియు ఆ ప్రాంతం చుట్టూ పన్నెండు బాలికల పాఠశాలలను స్థాపించింది. ఇది సెరంపూర్ మిషనరీలు దేశవ్యాప్తంగా పాఠశాలలను స్థాపించడానికి చేసిన పెద్ద ప్రయత్నంలో భాగం (1818 నాటికి, మొత్తం 126 స్థాపించబడ్డాయి). ఆమె తన భర్త మరణించిన పది సంవత్సరాల తరువాత 1847 మార్చి 5న మరణించింది. సెరంపూర్ మిషన్ చరిత్ర రాసిన ఆమె కుమారుడు జాన్ క్లార్క్ మార్ష్ మన్ ఆమెను "భావోద్రేకాలు, భక్తి మరియు ఉన్నత భావాలు, మంచి తెలివితేటలు, దృఢమైన మనస్సు గల స్త్రీ. ఆమె ఎంతో నిరాసక్తత కలిగిన స్త్రీ అయినప్పటికీ, తన భర్త జీవితాన్ని అంకితం చేసిన గొప్ప కార్యంలో సహభాగినిగా ఉంటూ ప్రతి విషయంలోనూ సహకరించేది. మరియు ఆమె నిగ్రహాన్ని కోల్పోని విధంగా స్నేహపూర్వకమైన స్వభావము కలిగి ఉండేది" అని వర్ణించాడు.

హన్నా యొక్క జ్ఞాపకార్థ కూడికలో ఆమె కుమార్తె రేచెల్ వోయిగ్ట్ తన తల్లి యొక్క ప్రారంభ జీవిత వివరాల యొక్క తన జ్ఞాపకాలను పూర్తి వివరాలతో వర్ణించారు. "మీ ప్రియమైన తల్లి, విమోచకుని ప్రేమ నుండి భారతదేశంలో ఆయన లక్ష్యం కోసం అన్నింటినీ త్యాగం చేసింది." ("Your dear mother, from love to the Redeemer, gave up all for the sake of His cause in India.") అని తన తండ్రి వివరించడాన్ని ఆమె గుర్తు చేసుకుంది. హన్నా యొక్క పత్రికలు మరియు రాసిన ఉత్తరాలు, చివరి వరకు అన్నింటినీ త్యజించి పరిచర్యలో కొనసాగిన ఒక గొప్ప స్త్రీని మనకు వివరిస్తాయి. అత్యంత సృజనాత్మకత, బహుముఖ ప్రజ్ఞావంతురాలైన మహిళగా చాలా ఒత్తిడితో కూడిన సమయాల్లో మిషన్‌కు మూల స్తంభంగా నిలచి 'పిల్లర్ ఆఫ్ ద సెరంపూర్ మిషన్' అనే ఖ్యాతిని పొందిన హన్నా జీవితం ప్రభువును ప్రేమిస్తూ, పరిచర్యలో పాల్గొనుచున్నమహిళలందరకీ గొప్ప ప్రేరణ.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనురుల నుండి సేకరించబడినది)

– రూత్ వినయ్, ప్రగతినగర్, హైదరాబాద్



# నేను ఇంకో కథ రాశానోచ్!

చిన్న కథల పోటీలో మొదటి బహుమతి వచ్చింది సుగుణకు. మొదట నమ్మలేకపోయింది. తను రాసిన కథను మళ్ళీ మళ్ళీ చదువుతూ ఉంటే తనకే ముచ్చటేసింది. ఎంత బాగా రాశానబ్బా! ఆ పదాల పొందిక, చెప్పాలనుకున్న ఉద్దేశం చక్కగా అమరాయి. 'నేను రాయగలను అనే అభిప్రాయం కల్గింది. ఈ స్ఫూర్తిని ఇలా వదిలేయ్యకుండా తనలోని నైపుణ్యాలకు పదును పెట్టి మరింద మెరుగులు దిద్దుకోవాలని తలంచింది. కానీ ఆఫీసు పనులు, ఇంటి పనులు, పిల్లల చదువులు, సమస్యలు అన్నీ తన నైపుణ్యాలకు అడ్డుకట్ట వేస్తున్నాయేమో? అనుకుంది. దేవా! నా రచనలు కేవలం క్రైస్తవ లోకానికే గాక సమాజాన్ని కాస్త ఆలోచింపజేసివిగా ఉండేలాగ చేయవా? అని ప్రార్థిస్తూ ఉంది రోజు.

బాగా అలసిపోయి ఆఫీసు నుండి వచ్చింది సుగుణ. ఈ రోజైనా కాస్త వెసులు బాటు అవుతుందేమో తను కథ రాయడానికి అనుకుంది. 'మహిళ దినోత్సవం' సందర్భంగా స్త్రీల ఔన్నత్యాన్ని తెలిపే మంచి కథలకు ఆహ్వానం అంటూ ఓ పత్రిక ప్రకటించింది. మంచి కథ రాయాలని దాని గురించి నిత్యం ఆలోచిస్తూ మంచి పదాలు, ఆలోచనలు వచ్చినపుడెల్లా చేస్తున్న పని మధ్యలో ఆపి ఓ నోట్స్‌లో రాసుకుంటూ ఉంది. అయినా ఒకదానికి ఒకటి పొంతన లేనివిగా ఉన్నాయి. రాయాలనుకున్న కథకు సరైన రూపం కల్గడం లేదు. ఇల్లంతా గందరగోళంగా ఉంది. పిల్లలు ఆడుకున్నారనే విషయం అర్థమయ్యింది. ఈ లోకంలో ఇంత భయంకరంగా ఇంక ఏ పిల్లలు ఆడుకోరేమో అనుకుంటూ వాటిని సర్దిపెట్టింది. ఈయన కూడా ఇవేమి తన వస్తువులు కావని తనకు పట్టనట్టే ఉంటారు అనుకుంటూ తన భర్త చదివేసి పడేసిన న్యూస్ పేపర్ సర్దింది. అంతలో అమ్మా ఆకలి అనుకుంటూ పరిగెత్తుకొచ్చారు పిల్లలు. వాళ్ళని అలా చూడగానే కోపమంతా ఎగిరిపోయింది. పాపం ఎప్పుడో తినుంటారు. వాళ్ళు స్కూలుకు తీసికెళ్ళేవి కూడా ఎంత బాక్సులని అని మనసులో అనుకుంది. ఉండండి నాన్న అరగంటలో ఏదైనా చేసిపెడతా అంటూ హడావిడాగా కిచెన్‌కి వెళ్ళి పోయింది సుగుణ తన ఆకలిని కూడా మర్చిపోయి.

వాళ్ళ ఆకలి తీరగానే హోం వర్క్ చేయడానికి సిద్ధపడ్డారు ఇద్దరు పిల్లలు. తన భర్త ఇంటికి రావడానికి ఇంకా టైం పడుతుంది. కనుక వాళ్ళ దగ్గర కూర్చొని కథను గురించి ఆలోచిస్తూ ఉంది సుగుణ. అమ్మా! కథ రాస్తున్నావా? అంది పాప. ఆమాటకు తుళ్ళిపడి తన బిడ్డవైపు చూస్తూ చిరునవ్వు నవ్వింది. ఒకే మేము నిన్నేమి డిస్టర్బ్ చేయములే. బాగా రాయాలి మళ్ళీ నీకే బహుమతి రావాల మ్మా అన్నాడు బాబు. ఈసారి గట్టిగా నవ్వింది బాబు మాటలకు. చాలా సంతోషం అన్పించింది. వాళ్ళిద్దరి ముద్దు మాటలకు, ప్రోత్సాహానికి. హఠాత్తుగా సామెతలు 31వ అధ్యయంలో ఉన్న

'ఆ స్త్రీ' గుర్తొచ్చింది. 'ఆదర్శవంతురాలైన గృహిణి' కి ఆమెనే మాదిరి. అందరికి అన్నీ తరాల వారికి అనుసరణీయమైనదే. ఆమెలోని వ్యవహార దక్షత, బలం, ధనసంపత్తి, శారీరక పటుత్వం, లాభప్రాప్తి, నమకత్వం ఆమెలోని సుగుణాలు. ఆమె మేలే గాని 'కీడెమీ' చేయదు. ఈ వచనం గుర్తు చేసుకుంటూ ఉంటే 'ప్రేమ అపకారాన్ని మనసులో ఉంచుకొనదు' అనే వాక్యం గుర్తొంచింది సుగుణకు. ద్రాక్షతోట కొనడం, కష్టపడి పనిచేయడం, దీపం వెలుగుతూ ఉండడం ఆమె గుణలక్షణాలకు నిదర్శనం. దీనుల పట్ల, దరిద్రుల పట్ల ఆమె దృక్పథం ప్రశంసనీయం.

'దరిద్రులకు అప్పిచ్చువాడు యెహోవాకు అప్పిచ్చువాడు' అనే వాక్యం గుర్తొచ్చింది మళ్ళీ తనకు. ఆ స్త్రీ తన ఇంటి వారు ఎప్పటికీ క్షేమంగా. సుఖంగా ఉండాలని కోరుకుంటుంది (తన ఇంటి వారికి చలి తగులునన్న భయముండదు). ఆమె ఆలోచన తన ఇంటి వారి పట్లనే గాక సమాజం పట్ల కూడా శ్రద్ధ చూపించే విధంగా ఉంది. వ్యాపార దక్షత ఆమెలోని నైపుణ్యతను తెలియజేస్తూ ఉంది.

ఆమె భర్త ఆమెయందు నమ్మిక ఉంచుతాడు, బైబిల్‌లో ఇక్కడ ఒకచోటనే దేవునిలో తప్ప ఒక మనిషిలో నమ్మిక కనపరచడం చూస్తాం. ఆమె దైవభక్తి గలది కనుకనే ఆమె భర్తకు ఆమెలో నమ్మిక. యౌవనస్థులకుండే బలం, వృద్ధులకుండే ఘనత, అనుభవ జ్ఞానం, కృపగల ఉపదేశాలు ఆమెకున్నాయి. ఆమె పిల్లలు ఆమెను గౌరవించడం, తన భర్త గొప్పవారితో కలిసి కూర్చోగల స్థాయి వెనుక ఆమె కృషి ఎంతో ఉంది. ఇలా ఆలోచిస్తూ కూర్చొని ఉన్న సుగుణకు తను రాయబోయే కథ పట్ల ఒక మంచి రూపం కలిగింది. "ఆమె" అనే శీర్షిక కూడా మదిలో మెదిలింది. అన్నీ అలా అమరిన సంతోషంలో హోం వర్క్ చేసి అలసిపోయి తన ఒడిలో పడుకోవడానికి వచ్చిన పాపను హత్తుకొని ముద్దు పెట్టుకుంది. దేవా! నా ఇల్లు కట్టుకొనే జ్ఞానాన్ని, గుణవతియైన ఆ స్త్రీ గుణవైశిష్ట్యాన్ని నాకు దయచెయ్యి. నీ బిడ్డలా నన్ను నడుపు అంటూ ప్రార్థించి, కథను రాసి ముగించింది.

దేవుని కృపలో బలమొందుతూ, తమ కుటుంబాలను దేవునిలో కడుతూ సమాజాలకు తమ చేతనైనంత చేయగలిగినంత మేలు చేస్తూ, దేవుని రాజ్య సువార్తలో పాలిభాగస్తులుగా వెలుగొందుతున్న యుఇయస్ఐ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్

✦✦✦✦✦✦✦✦

## మహిమ ప్రవేశం



కోదాడ సీనియర్ గ్రాడ్యుయేట్స్ అయిన డాక్టర్ రమేష్ బాబు మరియు సిస్టర్ సుజాత వారి పిల్లలను చూసి రావాలని 2022 నవంబర్ నెలలో ఆస్ట్రేలియా దేశానికి వెళ్లారు. జనవరి 22, 2023న డాక్టర్ రమేష్ బాబు గారికి గుండెపోటు రావడం, ఆపరేషన్ జరిగిన తరువాత నెల రోజులు స్పృహలో లేకుండా ఉన్న తరువాత చివరిగా ఫిబ్రవరి 26, 2023న ఆస్ట్రేలియాలో ప్రభువు పిలుపునందుకొని మహిమలోకి చేర్చబడ్డారు.

వీరు 17వ ఏట ఇయు బైబిల్ స్టడీస్ ద్వారా యేసు ప్రభువును తన సొంత రక్షకుడిగా అంగీకరించారు. పిహెచ్‌డి అయిన తర్వాత ఫుల్ టైం పరిచర్య కొరకై సమర్పించుకొని, కోదాడలో పయనీరింగ్ పరిచర్య చేశారు. విద్యార్థులకు చేరువుగా ఉండటం కోసం కోదాడ పట్టణంలో కొన్ని కళాశాలలో పార్ట్ టైం జువాలజీ లెక్చరర్‌గా కొంతకాలం పనిచేశారు. ఆ తర్వాత వరల్డ్ విజన్ సంస్థలో మేనేజర్‌గా మరియు వివిధ స్థాయిల్లో విజయవాడ, ఏలూరు, సింగరాయకొండ మొదలగు ప్రాంతాల్లో పనిచేస్తూ అనేకమంది పేదవారికి క్రీస్తు ప్రేమను పంచారు.

కోదాడ నందు టీడబ్ల్యూఎం (టేబుల్ ఇన్ ద వైల్డర్నెస్ మినిస్ట్రీస్) సంఘాన్ని స్థాపించి కుటుంబంగా అనేకమందిని ప్రభులోకి నడిపించారు. వీరు కోదాడ ఇయు పరిచర్యకు ఎంతగానో తోడ్పడినారు. మంచి వర్తమానికునిగా, సింగర్‌గా, కౌన్సిలర్‌గా, కాపరిగా అనేకమందిని బలపరిచారు. ప్రభువు వీరి సతీమణి సుజాత గారికి, కుమారులు జోసెఫ్, జోయల్, కుమార్తె సోనీ జాయ్‌ల కుటుంబాలకు, సంఘానికి, యుఇయస్ఐ సభ్యులకు ఆదరణ కలిగించాలని, పరిచర్యలో తీరనిలోటు పూడ్చబడాలని ప్రార్థించగలరు.




COVID and the post-COVID period impacted individuals and nations. Our ministry was restricted mostly to online meetings, which affected our close fellowship. The impact is that we are powerfully and forcefully pushed into spiritual dryness, albeit slowly, keeping us away from the warmth of the fellowship and blurring our vision and making us inactive in ministry. Therefore, the concepts of working together while loving one another, togetherness, belongingness, and building each other up must be reinitiated afresh. The relationships among the members must be renewed, and building relationships must become habitual. Working together as students, graduates, and staff as one body, is the unique feature of UESI ministry.

Unless we know and experience the importance of the fellowship and warmth of the relationships, we cannot work together and establish the kingdom among the cream of the society, i.e., students.

### 1. Importance of working together

UESI is a God-given ministry to serve the student community through individuals, families, committees, and members made up of a combination of students, graduates, and staff. God raised this movement with a great vision: “Transformed students impacting the campuses and the nation as disciples of the Lord Jesus Christ”. As members of UESI we are accountable to God for the vision and mission of UESI. In the present situation, students are addicted to unwanted media, bad friendships, and trends that are creating havoc in their lives and pushing them into loneliness and depression, thereby instigating them to crave sensuality. Even some of the believing students, single graduates, and young families are also knowingly and unknowingly falling into this trap to some extent. Therefore, on the one

side we need to preach the gospel among the unbelieving college and university students, and on the other, there is a great need to counsel, follow up, and mentor students personally. As a team, we need to strive to restore and establish the ministry.

## 2. Essentials to working together

### A. Fellowship

Fellowship binds one another. The Greek word for fellowship is "Koinonia". It means Christian fellowship or communion with God or, more commonly, with fellow Christians. It is the spiritual union of believers with Christ.

The basic principle in a fellowship is that of possessing something and sharing it with others. (Acts 2:44-46). Members of a fellowship meet, share their experiences, encourage one another, depend upon one another, and trust one another. The members get to know each other, they grow sensitive to one another's spiritual and material needs, and they learn to care for one another and share with one another.

The aim of a Christian fellowship is that the members are strengthened in their faith in Jesus and eventually they go out to bring others to Christ and fellowship.

This beauty of fellowship: the individual care and concern, the love and affection shown and experienced, the encouragement and encountering challenges as a team has attracted hundreds of students across the nation. The time we spend in the fellowship is profitable, valuable and enriching.

### B. Relationships

#### The Basics of Relationships:

The relationships start with God. He is the author of relationships. He is the one practicing relationships, which is clearly evident in Trinity. Man was created for relationships. Our God is a relational God. A Relational God wants to relate to a relational man.

#### Basis for relationships – Godhead:

The beauty of relationships is reflected in the Godhead.

1. They were together in creation (Gen 1:26)
2. They always honor each other (Matt 3:17; Jn 5:19; Jn 15:26)
3. They are ones revealing them to us (Matt 1:11; Jn 1:18)
4. They are on the same page in exalting each other (Matt 9:7; Jn 7:16; Jn 16:13)
5. There is obedience overflowing (Jn 5:27; Jn 5:30; Jn 8:11; Matt 13:32)
6. They have one purpose (Eph 1:4; Eph 1:7; Jn 6:63)

#### The Bible for relationships – 'one another' principle

The Bible is full of 'one another' relationships. This shows how God is interested in the that we should be interested in 'one another'. These 'one another' principles, scripted in the Bible, are commandments, not suggestions. If there is no deviation from these principles, there will not be any relationship problems. Therefore, we have to dig deep into these principles, memorize them, and keep them as a checklist to measure the kind of relationships we maintain with one another.

1. Mark 9:50 - Be at peace with one another
2. Rom 12:10 - Give preference to one another
3. Rom 12:16 - Be of the same mind towards one another
4. Rom 14:13 - Do not judge one another

5. Rom 14:19 - Build one another
6. Rom 15:7 - Accept one another
7. Rom 15:14 - Admonish one another
8. I Cor 12:25 - Have the same care for one another
9. Gal 5:13 - Serve one another
10. Eph 4:2 - Show forbearance to one another
11. Eph 4:25 - Speak the truth to one another
12. Eph 4:32 - Be kind to one another, tenderhearted, forgiving
13. Eph 5:21 - Be subject to one another
14. Col 3:13 - Bear with and forgive one another
15. I Thes 4:18 - Comfort one another with the words of salvation
16. I Thes 5:13 - Live in peace with one another
17. I Thes 5:15 - Seek that which is good for one another
18. James 4:11 - Do not seek to harm one another

### 3. Working together

"The work done by several associates with each doing apart but all subordinating personal prominence to the efficiency of the whole" – Merriam Webster Dictionary

"The process of encouraging members of a group to work well together" - Cambridge Dictionary

Togetherness can be defined as a feeling of satisfaction in being united with other people for a specific purpose.

Simply being in close physical closeness to a crowd of people does not create that feeling of togetherness. A spirit of unity that results when minds are in agreement creates togetherness.

Togetherness has some practical benefits over being alone, and this is true in many situations: "Two are better than one, because they have a good return for their labor: If either of them falls, one can help the other lift. Also, if two lie down together, they will keep warm. But how can one keep the warmth alone? Though one may be overpowered, two can defend themselves. A cord of three stands is not quickly broken" (Eccl 4:9–12).

Togetherness is one of the most important themes in the New Testament. In Jesus longest prayer recorded, he prayed "that they may all be one, as you, Father, are in me and I in you" (Jn 17:21).

In some of his epistles, the apostle Paul pleaded with the churches to "preserve the unity of the Spirit through the bond of peace". Eph 4:3; Col 3:12-14 says, "Therefore, as God chosen people, holy and dearly loved cloth yourselves with compassion, kindness, humility, gentleness, and patience. Bear with each other and forgive one another if any of you has a grievance against someone. Forgive as the Lord forgive you. And over all these virtues, put on love, which binds them all together in perfect unity."

Proverbs 27:17 "Iron sharpeneth iron; so, a man sharpeneth the countenance of his friend." (KJV)

"A team has checks and balances; one person watches the other one's back. They help them if they falter or lose sight of the girl, just like in friendship. A good friend is not someone who always agrees with you about what you do or say. A real friend is someone who is willing to challenge you to be a better person. A team player encourages his fellow team members to be better players. Team-



> Nehemiah's team had people from different backgrounds. There are different kinds of people in his team. People were from different trades.

work and friendship both work in a similar way.

**Biblical Models for Working Together:**

**i. Jesus worked as a team**

Jesus used people from different backgrounds to reach the world. He utilized tax collectors, physicians, fishermen, women, children, etc. He also used the wealthy, poor, masters, slaves, passive people, and dynamic people in his team.

**ii. Paul worked as a team**

Paul the Apostle was a team player. It is said that the Apostle Paul had almost 40 people in his team.

**iii. Nehemiah worked as a team**

**a. Types of people who worked on the wall**

In Nehemiah, different kinds of people are mentioned who built the wall.

**b. People were from everywhere.**

Nehemiah's teamwork involved people from everywhere. There are people from within the city, next to the city, and outside the city that came to rebuild the wall.

**c. People were from different backgrounds.**

Nehemiah's team had people from different backgrounds. There are different kinds of people in his team. People were from different trades. Nehemiah was a cupbearer 1:11. Some of these people were priests (3:3), goldsmiths (3:8), perfumers (3:8), and merchants (3:32). There were rulers and workers from different classes.

Rephaiah, son of Hur, was ruler of a half-district of Jerusalem (Neh 3:9).

Shallum, son of Hallohesh, ruler of a half-district of Jerusalem, repaired the next section with the help of his daughters (Neh 3:12).

**d. There were men and women, young and old.**

Nehemiah's team had men and women, young and old. Everyone needed to participate for this job to get done.

There was perfect unity among the workers. They stepped outside of their expertise because there was a

